**Publication :** Andhara Jyothi

**Region :** Hyderabad

**Date :** Feb 14, 2011

# తల్లిదండ్రుల ఇష్టాలను పిల్లలపై రుద్దకూడదు

హైదరాబాద్, ఫిబ్రవరి 13(ఆన్‌లైన్ సిటీబ్యూరో): సాధారణంగా తల్లిదండ్రులందరూ వారి కోరికలను పిల్లలపై రుద్దుతారని, అలా చేయడం వల్ల పిల్లలు తమ ఇష్టాలను కోల్పోయి మనోవేదనకు గురవుతారని అపోలో వెల్‌నెస్ వైస్ ప్రెసిడెంట్, క్లినికల్ సైకాలజిస్ట్ సవిత డి మీనన్ అన్నారు. ఆదివారం ఐ డిస్కవరీ ఫౌండేషన్ చిల్డ్రన్ ఆఫ్ టుమారో అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పిల్లలపై ఒత్తిడి పెంచితే వారి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి జీవితంలో అతి ముఖ్యమైన మెట్టు విద్యార్థి దశ అని ఈ దశలోనే తీవ్ర ఒత్తిడికి గురవుతే యవ్వనం దశలో కూడా అదే వేదనతో ఇబ్బంది పడతారని చెప్పారు దాదాపు 70 శాతం ఇలాగే జరుగుతోందన్నారు. మనిషి మొదటి 25సంవత్సరాల్లోనే ఆసక్తితో విద్యనభ్యసించగలదని ఆ తర్వాత ఉద్యోగ జీవితానికి, కుటుంబానికి అంకితమవుతాడని చెప్పారు. వారి జీవితంలో ఏది సాధించాలనుకున్నారో ముందు దాన్ని

**క్లినికల్ సైకాలజిస్టు సవితా డి మీనన్**



సదస్సులో మాట్లాడుతున్న సవితా

తెలుసుకోవాలిని, దానికి తగ్గట్టుగా పిల్లల మనస్తత్వాన్ని కల్పించాలిని చెప్పారు. అందుకే ఇప్పటి నుంచి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తేనే పిల్లలు భావి పౌరులుగా మంచి గుర్తింపు పొందుతారన్నారు. అనంతరం ఐ డిస్కవరీ ఫౌండేషన్ ఫౌండర్, మేనేజర్ ఆశిష్ రాజ్‌పాల్ మాట్లాడుతూ పిల్లలో పరిశోధనాత్మకంగా విద్యనభ్యసించేందుకే తాము ఇలాంటి అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తున్నామన్నారు. నాయకత్వ లక్షణాలు, పరిశోధనాత్మక విలువలు, ఇతరత్రా అంశాలపై ముఖ్యంగా దృష్టి కేంద్రీకరించామన్నారు. ఈ చిల్డ్రన్ ఆఫ్ టుమారోకు రెండు మూడు నెలల కింద స్కూల్స్ ఆఫ్ టుమారో అనే అవగాహన సదస్సును నిర్వహించామని చెప్పారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంతో దేశవ్యాప్తంగా దాదాపు 30వేల మంది అధ్యాపకులకు వీడియో కాన్ఫరెన్స్‌లో అవగాహన నిర్వహించామన్నారు. విదేశాల్లోలాగేనే తక్కువ చదవడం ఎక్కువ తెలుసుకోవడం ఎంతో ముఖ్యమైనదని చెప్పారు. పిల్లలకు,తల్లిదండ్రులకు మధ్య ఉన్న అవగాహనను ముందు తెలుసుకుని దానికి తగ్గటుగా అటు పిల్లలను, ఇటు తల్లిదండ్రులను చైతన్యవంతం చేస్తున్నామన్నారు. త్వరలోనే రాష్ట్రంలోని విద్యాలయాల్లో కూడా సీడీలు,ఇతరత్రా సామగ్రితో అందరికి అవగాహన కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సదస్సుకు వచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులతో చర్చ నిర్వహించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, పలు పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.